క్లుప్తంగా

నరసింహస్వామికి పవిత్రధారణ



పవిత్రధారణలో లక్ష్మీనరసింహస్వామి

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గుట్టపై ఉన్న శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామికి 16వ వార్షిక పవిత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం పవిత్రధారణ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరి జగన్మోహన్‌రావు పర్యవేక్షణలో స్వామి వారికి విశేష అర్చన, మహాశాంతి హోమం వంటి కార్యక్రమాలను దేవాలయ అర్చకులు, పండితులు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఆల్ ది బెస్ట్..



ప్రదర్శన వద్ద డీఈఓ, తదితరులు

ఖమ్మం సహకారనగర్: చంద్రయాన్‌–3 విజయవంతమవుతుందనే సమాచారంతో సోమవారం నగరంలోని ఆర్‌ఆర్ హైస్కూల్‌లో ఆల్ ది బెస్ట్ చంద్రయాన్‌–3 కార్యక్రమాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి ఈ.సోమశేఖర శర్మ, జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్, ఖజానా శాఖ జిల్లా అధికారి వెంటపల్లి సత్యనారాయణలు పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు చిన్న చిన్న ప్రయోగాలతో ప్రారంభమై భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.సైదులు, పాఠశాల చైర్మన్ టి.మధుసూదన్‌రావు, డైరెక్టర్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచాలి

తిరుమలాయపాలెం: మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కూసుమంచి ఏడీఏ విజయచంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని బచ్చోడుతండాలో హరితాహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సీతారాంరెడ్డి, ఏఈఓలు రమేష్, ప్రదీప్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లపై రాజకీయ కక్ష తగదు

ఖమ్మం మామిళ్లగూడెం: ముదిరాజ్‌లపై రాజకీయ కక్ష తగదని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ పేర్కొంది. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు హనుమంతరావు మాట్లాడుతూ.. ముదిరాజులకు ఏ రాజకీయ పార్టీ రాజకీయ అవకాశం కల్పిస్తుందో ఆ పార్టీకి ప్రాధాన్యత కల్పించి గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొప్పెర జానకిరాములు, అనంతరాములు, సైదులు, కేశవరావు, రమేష్, వెంకన్న, సురేష్, సాయి, సురేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల ముసాయిదా జాబితా

ఖమ్మంఅర్బన్: ఓటర్ల జాబితాలకు సంబంధించిన ఓటర్ల ముసాయిదా జాబితాను కలెక్టర్ ప్రకటించారు. ప్రకటించిన జాబితాలను ఖమ్మం నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వద్ద బూత్‌ల వారీగా గోడలపై అంటించారు. జాబితాల్లో పేరు లేని వారు అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం సెప్టెంబరు 19 కల్లా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	40	బచ్చలికూర	5
వంకాయ	40		20
బెండకాయ	36	పాలకూర	4
పచ్చిమిర్చి	58		20
కాకర	56	చుక్కకూర	4
బోడ కాకర	200		20
బీర	40	తోటకూర	5
దొండ	36		20
పొట్లకాయ	36	గోంగూర	4
చిక్కుడు	60		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	4
క్యాబేజీ	26		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		30
చామగడ్డ	38	పుదీన	1
క్యారెట్	40		30
క్యాప్సికం	50	-ఖమ్మం వ్యవసాయం	

రాజధానికి దీటుగా ఖమ్మం అభివృద్ధి

అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్: హైదరాబాద్ నగరానికి దీటుగా ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలో పలు డివిజన్లలో రూ.2.10 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 18వ డివిజన్ శ్రీరాంనగర్ రోడ్ నం.5లో రూ.కోటితో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు, 31వ డివిజన్ రూ.70 లక్షలతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు, 33వ డివిజన్ గాంధీనగర్‌లో రూ.40 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకెళ్లామని మంత్రి అన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..
మంత్రి పువ్వాడ సిఫారసు మేరకు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. 206 మందికి గాను రూ.77.04 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

లెర్నింగ్ లైసెన్స్ పత్రాలు..
డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్ మేళాలో భాగంగా పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యాన అందిస్తున్న ఎల్‌ఎల్‌ఆర్ పత్రాలను మంగళవారం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో అభ్యర్థులకు అందజేశారు. దాదాపు 10 వేల మందికి రూ.50 లక్షలు తానే భరించి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించామని వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఈఈ పబ్లిక్ హెల్త్ రంజిత్, ఆర్‌టీఓ తోట కిషన్‌రావు, జిల్లా ఆర్‌టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ..
ఖమ్మంఅర్బన్: రఘునాథపాలెం మండల బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు బానోత్ ప్రమీలను మంగళవారం మంత్రి అజయ్‌కుమార్ పరామర్శించారు. ఇటీవల ప్రమీలకు మేజర్ ఆపరేషన్ అయి రోటరీనగర్‌లోని తన ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యాన ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీనగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, పలువురు ఉన్నారు.

నేడు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన..
రఘునాథపాలెం: రఘునాథపాలెంలోని ఖమ్మం – ఇల్లెందు ప్రధాన రహదారిని నాలుగు లేన్లు విస్తరించే పనులకు బుధవారం రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేయనున్నారు. కోయచలక క్రాస్ నుంచిసుడా పార్కు వరకు ఈ రహదారి పనులను రూ.5 కోట్ల సుడా నిధులతో చేపట్టనున్నారు. పనులకు శంకుస్థాపన అనంతరం మండల కార్యాలయాల ఆవరణలో జరిగేసభలో మంత్రి మాట్లాడుతారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల సంబరాలు



మంత్రిని సన్మానిస్తున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్

ఖమ్మంఅర్బన్,రఘునాథపాలెం: బీఆర్‌ఎస్ అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థిగా మళ్లీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు కేటాయించడం పట్ల నగరం, మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మండల వైస్ ఎంపీపీ గుత్తా రవి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మాధంశెట్టి హరిప్రసాద్, దిశా కమిటీ సభ్యుడు, సర్పంచ్ మెంటం రామారావులతో పాటు పిన్ని కోటేశ్వరరావు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, దొంతు సత్యనారాయణ, నున్నా శ్రీను, తోటా వెంకట్, చిలకల వెంకటనర్సయ్య, పొదిల పాపారావు తదితరులు ఉన్నారు.

టీఎన్జీవోస్ నాయకుల సన్మానం..
ఖమ్మం సహకారనగర్: ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించటం పట్ల టీఎన్జీవోస్ నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం వీడీవోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్, కార్యదర్శి ఆర్‌వీఎస్ సాగర్, నాయకులు, అధ్యక్షులు జీ.ఎస్.ప్రసాద్ రావు, హకీమ్, బుద్దా రామకృష్ణ, శాబాసు జ్యోతి, స్వప్న, సాయి శిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల ర్యాలీ..
ఖమ్మంరూరల్: పాలేరు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ మండల నాయకులు మంగళవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట నుంచి వరంగల్‌క్రాస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమ, జెడ్పీటీసీ ఎ.వరప్రసాద్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, నాయకులు ముత్యం కృష్ణారావు, గూడా సంజీవరెడ్డి, జర్పుల లక్ష్మణ్, మట్టా వెంకటేశ్వరరావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీచైర్మన్‌కు శుభాకాంక్షలు..
ఖమ్మం సహకారనగర్: మధిర నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్‌ను ప్రకటించటం పట్ల పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని జెడ్పీచైర్మన్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు చిరంజీవి..

ఖమ్మంగాంధీచౌక్: సమాజ సేవలో సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి ఆదర్శనీయుడని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు నగరంలోని వర్తక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించాక మాట్లాడారు. చిరంజీవి ఆశయాన్ని ముందుకు తీసుకుపోయేందుకు రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అభిమాన సంఘ ప్రతినిధులు వీరేష్ గౌడ్ రుద్రగాని ఉపేందర్, ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు జీ.వై.నరేష్, అంకిత మహేందర్‌ల ఆధ్వర్యాన నిర్వహించిన ఈ వేడుకల్లో 80 మంది అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం, తోట రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రవిచంద్ర అభిమానుల అన్నదానం..



అన్నదానం చేస్తున్న వద్దిరాజు రవిచంద్ర అభిమానులు

ఖమ్మంమయూరిసెంటర్: మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక కవిరాజ్‌నగర్‌లో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు ఆధ్వర్యాన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభిమానులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర యూత్ సభ్యులు రాపర్తి రాజా, గోలెపు గణేష్, బోయిన కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యం ఏర్పాటు

నేలకొండపల్లి: మండలంలోని నాచేపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ రోశమ్మ అనే ఒంటరి మహిళ ఏడాదిన్నర నుంచి విద్యుత్ సౌకర్యం లేక, పరిసరాల్లో పిచ్చి మొక్కలతో ఉన్న రేకుల షెడ్‌లో నివాసం ఉంటుంది. విషయం తెలుసుకున్న స్థానిక అమ్మ చారిటబల్ ట్రస్టు సభ్యులు మంగళవారం రోశమ్మ ఇంట్లో విద్యుత్‌ను పునరుద్ధరించారు.

బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన శ్వేత

నేలకొండపల్లి: నేలకొండపల్లి తహసీల్దార్‌గా ఎస్.శ్వేత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన దారా ప్రసాద్ ఈనెల 2న బదిలీ కాగా, వరంగల్ జిల్లాకు చెందిన మంజులను నియమించారు. ఆమె విధుల్లో చేరకపోవడంతో బోనకల్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్.శ్వేతకు పదోన్నతి కల్పించి నేలకొండపల్లిలో పోస్టింగ్ ఇచ్చారు.

హెచ్‌ఆర్‌సీఐ సభ్యుడిగా తుమ్మలపల్లి



తుమ్మలపల్లి నరసింహారావు

రఘునాథపాలెం: హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా(హెచ్‌ఆర్‌సీఐ) సభ్యుడిగా మండలంలోని బూడిదంపాడుకు చెందిన తుమ్మలపల్లి నరసింహారావు నియమితులైనట్లు సంస్థ ప్రతినిధులు మంగళవారం తెలిపారు. వివిధ సామాజిక కార్యక్రమాలతో పాటు పౌరులకు న్యాయం జరిగేలా పోరాడి వారికి అండగా నిలిచినందుకు గుర్తింపుగా ఆయన నియమితులైనట్లు పేర్కొన్నారు. జిల్లా నుంచి మొత్తం 9 మంది ఎంపికైనట్లు చెప్పారు.

షోయబుల్లాఖాన్ వర్ధంతి

తిరుమలాయపాలెం: తన కలంతో ప్రజలను చైతన్యం పరిచి నైజాం నవాబును ఎదిరించిన కలం వీరుడు షోయబుల్లాఖాన్ అని సీపీఎం మండల కార్యదర్శి శ్రీను అన్నారు. మంగళవారం తిరుమలాయపాలెంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యాన నిర్వహించిన షోయబుల్లాఖాన్ 75 వర్ధంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తితో నేటితరం యువత ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు సాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు తుళ్లూరి నాగేశ్వరరావు, దామోదర్ రెడ్డి, గోపోజు రవి, ప్రసాద్, మనోజ్, వెంకటేష్, నాగేశ్వరరావు, రాములు, స్వాతిముత్యం తదితరులు పాల్గొన్నారు.

సివిల్ ఎస్‌ఐలకు పలువురి అభినందనలు



అభినందిస్తున్న ఎస్‌ఐ కొండలరావు

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండలంలోని నిరుపేద రైతు కుటుంబాల నుంచి ఇద్దరు పాపటపల్లికి చెందిన కొనకంచి అఖిల, వీవీపాలెంకు చెందిన తాళ్లూరి కోటేశ్వరరావులు ఇటీవల టీఎస్‌పీఎస్‌సీ విడుదల చేసిన ఎస్‌ఐ ఫలితాల్లో సివిల్ ఎస్‌ఐగా ఎంపికయ్యారు. మంగళవారం ఈమేరకు రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కొండలరావు ప్రత్యేకంగా వారిని అభినందించి సన్మానించారు.

విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం



ర్యాలీ తీస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: గత నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను అందించకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతూ.. విద్యారంగాన్ని విస్మరించిందని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ ఆరోపించారు. మంగళవారం స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మయూరిసెంటర్ నుంచి జెడ్పీసెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. అనంతరం మస్తాన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అనేక కొత్త హామీలిస్తూ ప్రజలను మభ్య పెడుతూ.. విద్యారంగాన్ని సైతం తుంగలో తొక్కారని పేర్కొన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న రూ.5,135 కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు క్రాంతి, సభ్యులు సాగర్, ఆర్‌కె. గోపి, ఉదయ్, వంశీ, సాయి, పావని, శిరీష తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి విస్తృత పర్యటన



పరామర్శిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రఘునాథపాలెం: మండలంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం పర్యటించారు. రాంక్యాతండా, మంగ్యాతండా, సూర్యతండా గ్రామాలను సందర్శించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ మలీదు జగన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మూర్తి, ఆరీఫ్, దేవ్ సింగ్, శంకర్ తదితరులు ఉన్నారు.

హమాలీ కుటుంబానికి ఆర్థికసాయం..
ఖమ్మంమయూరిసెంటర్: అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఊటుకూరి రామనర్సయ్య కుటుంబానికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థికసాయం అందజేశారు. ఈ నగదును వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేలను స్థానిక నాయకుడు బాణాల లక్ష్మణ్ వారికి అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్డా నగేష్, షేక్ ఇమామ్, మరాటి బీరేష్, ఎమ్మె రామకృష్ణ, హమాలీ సంఘం నాయకులు జెట్ట కృష్ణయ్య, దొడికె కృష్ణ, బుగ్గ శ్రీశైలం తదితరులు ఉన్నారు.

మనీషాకు అభినందన..
నగరంలోని 46వ డివిజన్ జూబ్లీపురకు చెందిన పేదింటి కుసుమం మిడిదొడ్డి మనీషా ఓపెన్ కేటగిరిలో ఎస్‌ఐ పోస్టుకు అర్హత సాధించడం పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం క్యాంపు కార్యాలయంలో అభినందించారు.

ముమ్మరంగా డ్రైడే..

రఘునాథపాలెం: మండలంలోని గ్రామ పంచాయతీల్లో మంగళవారం డ్రైడే కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పాత టైర్లు, గాబులు, కొబ్బరి బొండాల్లో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని, ఇంటితో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ దోమలు, ఈగలు దరిచేరకుండా తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. అనంతరం నివాసాల్లోని డ్రమ్ములు, టైర్లలో నిల్వ నీటిని తొలగించి బ్లీచింగ్ చల్లించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి



రాయగూడెంలో నాయకుల ప్రచారం

నేలకొండపల్లి: గత ఎన్నికల సమయాన ఇచ్చిన హామీలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు డిమాండ్ చేశారు. మండలంలోని రాయగూడెంలో మంగళవారం యూత్ జోడో.. బూత్ జోడో కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా కృషి చేయాలని కోరారు. నాయకులు బోయిన రామనాథం, లింగం వేణు, నవీన్, బోయిన నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయికులు

ఖమ్మం మామిళ్లగూడెం: నల్లగొండ జిల్లాలో ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఈ ఘటనకు నిరసనగా ఖమ్మం ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలపై శాంతియుతంగా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వారిపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇలాంటి పోకడలు ఉంటే విద్యార్థులు మిమ్మల్ని ఇంటికి పంపడం ఖాయమన్నారు. పెట్టిన కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, సహాయ కార్యదర్శి వీరేందర్, నాయకులు సాధిక్, నరేష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



బీరోలులో మిర్చినారును పరిశీలిస్తున్న ఏఓ

తిరుమలాయపాలెం: మిర్చి పంటలో ప్రస్తుతం వేరుకుళ్లు, కాండం కుళ్లు తెగుళ్లు సోకాయని, వీటి నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారాంరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని బీరోలు, బంధంపల్లి, బచ్చోడు గ్రామాలలో మిరప చేలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వేరుకుళ్లు తెగుళ్ల నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను కలిపి తడపాలన్నారు. కాండం కుళ్లు తెగులు నివారణకు థైయోఫినేట్ (రోకో) అనే మందుని లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రమేష్, ప్రదీప్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు మోకాళ్లపై నిరసన

ఖమ్మంఅర్బన్: మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షల్లో భాగంగా మంగళవారం మోకాళ్లపై కూర్చొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సీఐటీయూ కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. తొమ్మిది రకాల ప్రధాన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ దీక్షలో మిషన్ భగీరథ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నం వెంకయ్య, వేల్పుల అనంతరాములు, గోడ్ల నరసింహారావు, పల్ల మధుసూదన్ రెడ్డి, అనుబోతు బాలకృష్ణ, అబ్బూరి రవి, వంశీ, ఉపేంద్ర తదితర కార్మికులు పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సు పోస్టులను భర్తీ చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: స్టాఫ్ నర్సు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని స్టాఫ్ నర్సు యూనియన్ జిల్లా అధ్యక్షుడు మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1,827 స్టాఫ్ నర్సుల నియామకం కోసం మరొక నోటిఫికేషన్ ఇచ్చారని, దాన్ని మరో పరీక్షగా నిర్వహించకుండా ఆగస్టు 2న పరీక్ష రాసిన వారితోనే ఈ పోస్టులను కలపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సులకు 20 మార్కులు కలపటం సమంజసం కాదని, సీనియారిటీ, రాత పరీక్షలో మార్కుల ఆధారంగానే పోస్టులను నింపాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కల్యాణి, వీరకుమారి, మణి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలని ధర్నా




ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

ఖమ్మం వైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. మంగళవారం ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ ఆధ్వర్యాన ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య, సీఐటీయూ జిల్లా నాయకుడు వై.విక్రమ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రిలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న 259 మంది కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెలా 5వ తేదీ లోపు చెల్లించాల్సిన జీతాలను 20 రోజులు దాటినా చెల్లించకపోవడంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. కాగా, సంఘాల ఆధ్వర్యాన ప్రిన్సిపాల్, ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడం వల్ల కార్మికులు పని బంద్ చేసి, రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖమ్మం ఏరియా కార్యదర్శి కె.శ్రీనివాస్, అంబేద్కర్, జగదీష్, అశోక్, సీతారాములు, రమణ, రాములమ్మ, నాగమణి, సామ్రాజ్యం, స్వాతి, రమాదేవి, షైన్ హజ్, మంగ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం

తిరుమలాయపాలెం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే ప్రజా సంక్షేమం జరుగుతుందని టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని అజ్మీరతండాలో పర్యటించి సందర్భంగా ఆయన మాట్లాడారు. వరినాట్లు వేస్తున్న కూలీలతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితబంధు, బీసీ రుణాలు, గృహలక్ష్మి వంటి మోసపూరిత పథకాలు ప్రవేశపెట్టి పథకాలు అందకుండా చేస్తుందని ఆరోపించారు. రైతు రుణమాఫీ అమలు చేస్తున్నట్లు ప్రకటించినా.. వడ్డీ డబ్బులు కూడా తీరే పరిస్థితి లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒకే దఫా రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, ఇందిరమ్మ గృహాలు, నిరుద్యోగ భృతి, కూలీలకు సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ అజ్మీరతండా సర్పంచ్ బానోత్ రవి, తనగంపాడు సర్పంచ్ వేణుబ్రహ్మయ్య, దేశ్యా, శ్రీనివాస్, మోహన్, బత్తుల రమేష్, అంజని, నాగరాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..



పార్టీలో చేరిన వారితో కాంగ్రెస్ నాయకులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని 48వ డివిజన్‌కి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్‌లు తెలిపారు. మంగళవారం డివిజన్ ఇన్‌చార్జ్ తవడిబోయిన రవీంద్ర, అధ్యక్షుడు బోజడ్ల సత్యనారాయణ ఆధ్వర్యాన కాంగ్రెస్‌లో చేరగా.. పార్టీ జిల్లా అధ్యక్షుడు పార్టీ కుండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో మేచిని రామకృష్ణ, షేక్.జహీర్, నావీద్, షంషుద్దీన్, సాయిప్రసాద్, శివ కాగా కాంగ్రెస్ నాయకుడు పిట్టల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.